# కలెక్టరేట్‌లో ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమం నిర్వహణ



**అనంతపురం, ఏప్రిల్ 27 నవభూమి:** ఈనెల 28వ తేదీన సోమవారం అనంతపురం కలెక్టరేట్ లో ప్రజా సమస్యల పరిష్కార వేదిక (పబ్లిక్ గ్రీవెన్స్ రీడ్రసెల్ సిస్టం, పిజిఆర్ఎస్) కార్యక్రమం నిర్వహించడం జరుగుతుందని జిల్లా కలెక్టర్ డాక్టర్ వినోద్ కుమార్.వి, ఐ.ఏ.ఎస్ ఒక ప్రకటనలో తెలిపారు. ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమాన్ని కలెక్టరేట్లోని రెవెన్యూ భవనంలో ఉదయం 9 గంటల నుంచి మధ్యాహ్నం 1 గంటల వరకు నిర్వహించడం జరుగుతుందని, ఈ కార్యక్రమంలో అన్ని శాఖల జిల్లా అధికారులు పాల్గొంటారని తెలిపారు. ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమంలో తమ వివరాలతో పాటు వారి సమస్యలకు సంబంధించి అర్జీలను అందజేయాలని సూచించారు. అర్జీదారులు గతంలో ఇచ్చిన అర్జీలకు సంబంధించిన స్లిప్పును తీసుకురావాలని సూచించారు. సమస్య పరిష్కారమైనప్పుడు ఫోన్ కి మెసేజ్ వస్తుందని, అర్జీదారులు వారి ఫోన్ ను చెక్ చేసుకోవాలన్నారు. నోటీసులు, ఎండార్స్మెంట్ ను వాట్సప్ లో పంపిస్తున్నామని, ఎండార్స్మెంట్ బై రిజిస్టర్ పోస్ట్ మీరు ఇస్తున్న అడ్రస్ కు పంపిస్తున్నామన్నారు. అర్జీ ఇచ్చేటప్పుడు కరెక్ట్ గా దానిని పూరించాలన్నారు. రిపీటెడ్ అర్జీదారులు పాత రసీదును తీసుకురావాలన్నారు. ఈ అవకాశాన్ని జిల్లా ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని కోరారు.

## ఏపీ డిప్యూటీ స్పీకర్ రఘురామకృష్ణంరాజును కలిసిన మాజీ జడ్పీ చైర్మన్ కొక్కిరిగడ్డ



**దెందులూరు ఏప్రిల్ 27 నవభూమి** ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర అసెంబ్లీ డిప్యూటీ స్పీకర్ కనుమూరి రఘురరామ కృష్ణంరాజు ని మర్యాదపూర్వకంగా కలిసిన ఉమ్మడి పశ్చిమ గోదావరి జిల్లా మాజీ జడ్పీ చైర్మన్ కొక్కిరిగడ్డ జయరాజు కలిశారు. ఏపీ అసెంబ్లీ డిప్యూటీ స్పీకర్ కరుమూరి రఘురామకృష్ణంరాజుకు బొక్కేను అందజేసి శుభాకాంక్షలు తెలిపిన తెలుగుదేశం పార్టీ చింతలపూడి అసెంబ్లీ నియోజకవర్గ ముఖ్య నాయకులు. ఉమ్మడి పశ్చిమగోదావరి జిల్లా మాజీ జిల్లా పరిషత్ చైర్మన్

## ఏలూరు జిల్లాలో కాంగ్రెస్ పార్టీ బలోపేతానికి మరింత కృషి చేస్తా

### ఏపీ అధ్యక్షురాలు షర్మిలారెడ్డికి తెలిపిన జిల్లా అధ్యక్షుడు రామ్మోహన్రావు



**దెందులూరు ఏప్రిల్ 27 నవభూమి** ఎంత కష్టమొచ్చినా నష్టమొచ్చినా ఇచ్చిన మాట కట్టుబడేది కాంగ్రెస్ పార్టీ మాత్రమేనని ఓడిపోతామని తెలిసినా ఇచ్చిన మాట కోసం తెలంగాణ ఇచ్చిన ఏకైక పార్టీ కాంగ్రెస్ పార్టీ మాత్రమేనని రాబోయే రోజుల్లో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రాగానే ఆంధ్రప్రదేశ్ కు ప్రత్యేక హెూదా ఇచ్చి తీరుతామని ఆంధ్రప్రదేశ్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షురాలు శ్రీమతి వైఎస్ షర్మిల రెడ్డి అన్నారు.ఏలూరు జిల్లా పోలవరం నియోజకవర్గం ప్రతినిధులతో కలిసి ఏలూరు జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు సీనియర్ కాంగ్రెస్ నాయకులు, రాజకీయ వ్యూహకర్త రాజనాల రామ్మోహన్రావు ఆంధ్రప్రదేశ్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షురాలు శ్రీమతి వైఎస్. షర్మిల రెడ్డి కలిసి జిల్లాలో పార్టీ పరిస్థితులను వివరించారు. కాంగ్రెస్ పార్టీ బలోపేతానికి తీసుకుంటున్న చర్యలను ఏపీ పిసిసి అధ్యక్షురాలు వైఎస్ షర్మిల రెడ్డికి జిల్లా కాంగ్రెస్ పార్టీ ప్రెసిడెంట్ శ్రీ రాజనాల రామ్మోహనరావు ఆంధ్రారత్న భవన్ లో కలిసి పార్టీ యొక్క పరిస్థితులు ప్రభుత్వ నెరవేస్తున్న ప్రజా వ్యతిరేక విధానాలపై వివరించారు.

## గాలాయగూడెంలో మన్ కీ బాత్ కార్యక్రమం వీక్షిస్తున్న మండల భాజపా సీనియర్ నాయకులు బుజ్జి గోపాల్



**దెందులూరు ఏప్రిల్ 27 నవభూమి** దేశ ప్రధాని నరేంద్ర మోడీ నిర్వహిస్తున్న మాన్ కి బాత్ కార్యక్రమాన్ని పలువురు భాజపా నాయకులు వీక్షించారు. దెందులూరు మండలం గాలాయగూడెం సానిగూడెం గోపన్నపాలెం పరిధిలోని ఆదివారం ఉదయం 11.30ని. కి తెలుగులో దూరదర్శన్ సప్తగిరి ఛానెల్‌లో, ప్రధాని శ్రీ నరేంద్ర మోడి గారి 121 వ మన్-కి-బాత్ కార్యక్రమం గాలాయగూడెం 72 వ బూత్ స్థాయి లో మండూరి భార్గవ్ సాయి గారి నివాసం లో కుటుబ సభ్యులతో, స్నేహితులతో కలసి భాజపా సీనియర్ నాయకులు దెందులూరు మండలం భారతీయ జనతా పార్టీ మండల పూర్వ అధ్యక్షులు మండూరి బుజ్జి గోపాల్ నాయకులు పాల్గొన్నారు

## పదో తరగతి పరీక్షల్లో అత్యధిక మార్కులు వచ్చిన విద్యార్థుల అభినందించిన జిల్లా టిడిపి అధ్యక్షులు

### మాజీ ఉంగుటూరు ఎమ్మెల్యే గన్ని వీరాంజనేయులు

**దెందులూరు ఏప్రిల్ 27 నవభూమి** భీమడోలు మండల పరిధిలో క్రమశిక్షణతో టెక్నాలజీ కనుగుణంగా నాణ్యమైన విద్యను అందిస్తూ భీమడోలు పరిసర ప్రాంతాల్లో విద్య వ్యవస్థలో దూసుకుపోతున్న మానసా ఇంగ్లీష్ మీడియం స్కూల్ నుంచి 10వ తరగతి పరీక్షలలో ఉత్తమ ప్రతిభ కనపరిచిన రామిశెట్టి నాగ మంణికంట (592 మార్కులు), జలగం రేవంత్ (590 మారులు) లను సాధించిన విద్యార్థులను అభినందించిన ఏలూరు జిల్లా తెలుగుదేశంపార్టీ అధ్యక్షులు గన్ని వీరాంజనేయులు వారిని అభినందించారు. ఈ కార్యక్రమంలో మానసా ఇంగ్లీషు స్కూల్ అధినేత యలమర్తి రవీంద్ర మరియు అధ్యాపక సిబ్బంది పాల్గొన్నారు



# కొల్లేరును 3వ కాంటూరుకు కుదించాలి

- కొల్లేరు లంక గ్రామాల ముఖ్య నాయకుడు మోరు రామరాజు డిమాండ్
- జీరాయితీ భూములపై సుప్రీంకోర్టును ఆశ్రయిస్తా

**దెందులూరు ఏప్రిల్ 27 నవభూమి** : కొల్లేరు లంక గ్రామాల్లో ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని ప్రభుత్వం నూతనంగా ఏర్పడిన తర్వాత కొల్లేరు ప్రజలు తీవ్ర మనోవేదన చెందుతున్నారని కొల్లేరు రాష్ట్ర ముఖ్య నాయకులు మోరు రామరాజు ఆవేదన వ్యక్తం చేశారు. ఆదివారం కొల్లేరు గ్రామాల్లో మోరు రామరాజు పర్యటించారు. ప్రభుత్వం అస్తవ్యస్తమైన విధానాలతో కొంప కొల్లేరు చేసిందని, సుప్రీం లో వివిధ పిటిషన్లతో అస్తవ్యస్తంగా కొల్లేరు ప్రజల జీవనం మారిందని, కొల్లేరు లో చుక్క నీరు లేదని అన్నారు. మాజీ సీఎం జలగం వెంగళరావు ఇచ్చిన 175 సొసైటీలు పునరుద్ధరించాలని, ప్రభుత్వం మూడో కాంటూరు వరకూ కొల్లేరు ను కుదించాలని కోరారు. జిరాయితీ భూములు లపై సుప్రీంకోర్టులో పిటిషన్ వేస్తానని కొల్లేరు సంఘం రాష్ట్ర నాయకులు మోరు రామరాజు అన్నారు దీంతోపాటు కొల్లేరు పై రెగ్యులేటర్లు నిర్మించి, కొల్లేరు ను పరిరక్షించాలని, విజయవాడ నుండి వచ్చే పరిశ్రమల నుండి వచ్చే వ్యర్థాలు కొల్లేరు లో కలవకుండా చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. ఏలూరు జిల్లాలోని కొల్లేరు ప్రాంతంలో అటవీశాఖ అధికారులు తమకు ఇష్టం వచ్చినట్లు చెరువులను కొట్టేస్తున్నారని మత్స్యకారులు చేపల చెరువు లీజు దారులు కొల్లేరు ప్రజలు తీవ్ర మనోవేదన ఆందోళన చెందుతున్నారని కొల్లేరు రాష్ట్ర నాయకులు మోరు రామరాజు కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు లంక ప్రజలను కరుణించాలని వారిని ఇబ్బందులు పెట్టకూడదని వేడుకున్నారు.తన స్వంత 20 ఎకరాల భూమిని గత కొన్ని సంవత్సరాలుగా తన సొంత డబ్బుతో కొనుగోలు చేసినటువంటి జిరాయితీ భూమిని సైతం ఇబ్బందులు గురి చేస్తున్నారని దీనిపై జిరాయితీ భూములపై సుప్రీం కోర్టు లో ఇంప్లీడింగ్ పిటిషన్ వేస్తున్నానని కొల్లేరు సంఘం రాష్ట్ర ముఖ్య



నాయకులు మోరు రామరాజు మీడియాకు తెలిపారు. కొంతమంది కొల్లేరులో కొల్లేరు రైతులను ప్రజలను దోచుకునేందుకు బ్లాక్మెయిల్ చేసేందుకు మోసం చేసేందుకు చిన్న చిన్న విషయాలను అటవీ శాఖ అధికారులకు పై అధికారులకు దొంగ ఫిర్యాదులు చేస్తున్నారని వాటిని అటవీ శాఖ అధికారులు కానీ ఉన్నతాధికారులు గాని పరిగణలోకి తీసుకోవద్దని కొల్లేరు ప్రజలను కొల్లేరులో చాపల చెరువుల లీజుదారులను జిరాయితీ భూములదారులను ఎవరిని ఇబ్బంది పెట్టవద్దని మోరు రామరాజు అధికారులను కోరారు

### రూ.99కే క్వార్టర్..

# రూ.99 పైసలకే ఎకరా భూమి!

- కూటమి పాలనలో జరుగుతోందిదే..!
- 11 నెలల పాలన మాటలకే పరిమితం
- సూపర్ సిక్స్ హామీల అమలులో వైఫల్యం

**అనంతపురం, ఏప్రిల్ 27 నవభూమి** రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబుకు రాష్ట్ర ప్రయోజనాల కంటే రాజకీయ ప్రయోజనాలే ముఖ్యమా అని వైఎస్ఆర్‌సీపీ అనంతపురం జిల్లా అధ్యక్షుడు అనంత వెంకటరామిరెడ్డి ప్రశ్నించారు. కూటమి అధికారంలోకి వచ్చి 11 నెలలు అవుతున్నా ఒక్క హామీని కూడా నెరవేర్చలేదని మండిపడ్డారు. ప్రజలకు ఇచ్చిన సూపర్ సిక్స్ హామీల అమలులో ప్రభుత్వం విఫలమైందన్నారు. ఆదివారం వైసీపీ జిల్లా కార్యాలయంలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడారు. అలవికాని హామీలతో అధికారంలోకి వచ్చిన చంద్రబాబు 11 నెలలుగా మాటలకే పరిమితం అవుతున్నారని దుయ్యాబట్టారు. ఇంకా ఆయన ఏమన్నారంటే "రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం ఏర్పడి 11 నెలలు అవుతోంది. రాష్ట్రంలో పరిస్థితులు చూస్తే ఆందోళనకరంగా ఉన్నాయి. ఎన్నికల సమయంలో ఇచ్చిన సూపర్ సిక్స్ హామీలతో పాటు అనేక వాగ్ధానాలను మేనిఫెస్టోలో పెట్టారు. కానీ ఒక్క హామీని కూడా పూర్తిగా అమలు చేయలేదు. కేవలం మాటలకే పరిమితం అవుతున్నారు. రాష్ట్రంలో సంక్షేమం అందించే విషయంలో, అభివృద్ధి విషయంలో ఒక ప్రణాళికతో ముందుకు వెళ్లే పరిస్థితి కనిపించడం లేదు. కూటమి ప్రభుత్వం పింఛన్లు ఇవ్వడం మినహా ఏ పథకాన్నీ అమలు చేయలేదు. పింఛన్లలోనూ 11 నెలల కాలంలో సుమారు 3 లక్షల మందికి పైగా కోత పెట్టారు. దివ్యాంగుల పింఛన్లకు సంబంధించి సవాలక్ష నిబంధనలు పెడుతున్నారు. ముఖ్యమంత్రిగా ప్రమాణ స్వీకారం చేసిన తొలి రోజే డీఎస్సీపై చంద్రబాబు తొలి సంతకం పెట్టారు. 16 వేల పోస్టులు భర్తీ చేస్తానని చెప్పి 11 నెలలకు నోటిఫికేషన్ మాత్రమే ఇచ్చారు. వచ్చే అకడమిక్ ఇయర్ ప్రారంభం అయ్యేలోగా టీచర్ పోస్టులు భర్తీ చేసే పరిస్థితి కూడా కనిపించడం లేదు. సూపర్ సిక్స్ హామీలో భాగంగా తల్లికి వందనం కింద ప్రతి విద్యార్థికి ఏటా రూ.15 వేలు ఇస్తానని ఇప్పటికే ఒక ఏడాది ఎగ్గొట్టారు. ఈ ఏడాది మేలో తల్లికి వందనం ఇస్తానని గతంలో చెప్పారు. తాజాగా తల్లికి వందనం ఒక విడతలో ఇవ్వాలో.. ఎలా ఇవ్వాలో ఆలోచిస్తున్నామని చంద్రబాబు చెప్పడం చూస్తే ఆయనది నోరా? తాటిమట్టా? అని భావించాల్సి వస్తోంది. కూటమి అధికారంలోకి వచ్చాక రైతుల పరిస్థితి దారుణంగా ఉంది. గతంలో వైసీపీ అధికారంలో ఉండగా రైతు భరోసా పథకం కింద ఏటా రూ.13,500 అందజేశాం. కూటమి ప్రభుత్వం ఏటా రూ.20 వేలు ఇస్తామని చెప్పినా ఇప్పటి వరకు ఒక్క రూపాయి ఇవ్వలేదు. రైతులు పండించిన పంటకు గిట్టుబాటు ధరలు అందడం లేదు. ధాన్యం నుంచి ఉద్యానపంటల వరకు వేటికీ మద్దతు ధర లభించడం లేదు. 11 నెలల్లో వ్యవసాయశాఖ అనేది ఒకటుందా? అనే పరిస్థితికి వచ్చింది. రైతాంగాన్ని ఆదుకునే విషయంలో సమగ్రమైన సమీక్ష కూడా చేసిన దాఖలా లేదు. కేవలం రాజధాని పేరుతో కాలయాపన చేస్తున్నారు. 2014లో రాష్ట్రం విడిపోయాక చంద్రబాబు రాజధాని పేరుతో ఏ అభివృద్ధీ చేయలేదు. ఇప్పుడు రాజధానికి లక్ష కోట్ల పెట్టాలని అంటున్నారు. ఇప్పటికే అమరావతిలో 58 వేల ఎకరాలు అందుబాటులో ఉంది. మళ్లీ 44 వేల ఎకరాలు కావాలని అంటున్నారు. ఇప్పటికే సేకరించిన భూమిలో అభివృద్ధి చేయలేదు. రైతులకు ప్లాట్లు



కేటాయించలేదు. మళ్లీ ఇప్పుడు ల్యాండ్ పూలింగ్, భూసేకరణ అంటున్నారు. ఇది ప్రభుత్వమా? రియల్ ఎస్టేట్ వ్యాపారమా? చంద్రబాబు ముఖ్యమంత్రా? లేక సీఎం సీట్లో కూర్చుని రియల్ ఎస్టేట్ చేయడానికి ఉన్నారా? కూటమి పాలనలో రాష్ట్రంలోని అన్ని వర్గాలు అన్యాయానికి గురి అయ్యాయి. అధికారంలోకి వచ్చినప్పటి నుంచి అప్పులు చేయడమే పనిగా పెట్టుకున్నారు. ఇప్పటికే 1.47 లక్షల కోట్లు అప్పు చేశారు. ఇదేనా సంపద సృష్టి అంటే? చివరకు దేశ చరిత్రలో ఎక్కడా, ఎన్నడూ లేని విధంగా గనులను కూడా అప్పుల కోసం తాకట్టు పెడుతున్న పరిస్థితి దాపురించింది. రాష్ట్ర అభివృద్ధి విషయంలోనూ ఒక ప్రణాళిక లేదు. గతంలో ఐదేళ్లు రాజధాని పేరుతో ఎలా గడిపారో మళ్లీ అదే బాటలో వెళ్తున్నారు. గతంలో మోదీ రాజధాని కోసం మట్టి, నీళ్లు తెచ్చారు. ఇప్పుడు రాజధాని పునఃనిర్మాణం అంటూ మరోసారి ప్రధానిని రప్పిస్తున్నారు. 2014లో ఇదే ప్రధాని మోదీతో రాజధాని నిర్మాణానికి ఫౌండేషన్ వేయించి చివరకు 2019 ఎన్నికలు వచ్చే సమయానికి మోదీ ఏమీ చేయలేదని పొత్తు కూడా వీడారు.

ఆ తర్వాత పొత్తు పెట్టుకుని గెలిచి మళ్లీ ఇప్పుడు మోదీని రప్పిస్తున్నారు? ప్రజలకు ఏం సమాధానం చెబుతారు? రాయలసీమలో వెనుకబడిన జిల్లాలు ఉన్నాయి. వాటి అభివృద్ధి గురించి ఆలోచించరా? మోదీ రానున్న నేపథ్యంలో స్పష్టమైన ప్రకటన చేయించండి. అదేవిధంగా పోలవరం ప్రాజెక్టును 45.75 మీటర్ల నుంచి 41.15 మీటర్లకు తగ్గిస్తుంటే ఏమీ మాట్లాడరా? కేంద్రం కుట్ర చేస్తే అందులో మీరు భాగస్వాములయ్యారు. ముంపు ప్రాంతాలకు పరిహారం ఇవ్వాలనో.. ఇతర కారణాలు చూపితే తలూపుతారా? పోలవరం ఎత్తును కుదిస్తున్నా మారుమాట్లాడకుండా పోలవరం%-బనకచెర్ల అనుసంధానం పేరుతో మరోసారి మోసం చేస్తున్నారు. పోలవరం ఎత్తు తగ్గిస్తే నీరు ఎలా వస్తాయి? ఇదంతా ప్రజలను మభ్యపెట్టే ప్రయత్నమే. చంద్రబాబు ఎన్నికలకు ముందు ఒక మాట.. ఎన్నికల తర్వాత మరోమాట మాట్లాడుతున్నారు. గడిచిన 11 నెలల్లో రాజకీయ ప్రయోజనాలు తప్పితే రాష్ట్ర ప్రయోజనాల గురించి చంద్రబాబు ఆలోచించలేదు.

అన్ని వర్గాలను మోసం చేశారు. పరిశ్రమలు తెస్తామని చెప్పి ఊరూరా బెల్టుషాపులు తెచ్చారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక 99 రూపాయలకు క్వార్టర్ బాటిల్.. 99 పైసలకు ఎకరా భూమిని తమకు కావాల్సిన వారికి ధారాదత్తం చేస్తున్నారు. కోట్లు విలువైన భూమిని 99 పైసలకు ఇవ్వచ్చని నిరూపించిన ముఖ్యమంత్రి చంద్రబాబు మాత్రమే. ప్రధాని మోదీ రాక నేపథ్యంలో పక్కా ప్రణాళికతో రాష్ట్ర ప్రయోజనాల కోసం విన్నవించాలని కోరుతున్నాం" అని అనంత వెంకటరామిరెడ్డి సూచించారు.

# భవిష్యత్తులో ఉన్నత స్థాయికి చేరుకోవాలి



జిల్లా కలెక్టర్ డాక్టర్ వినోద్ కుమార్

**అనంతపురం, ఏప్రిల్ 27 నవభూమి** అంధ , అనాధ బాలికలు భవిష్యత్తులో ఉన్నత స్థాయికి చేరుకోవాలని జిల్లా కలెక్టర్ డాక్టర్ వినోద్ కుమార్.వి, ఐ.ఏ.ఎస్ ఆకాంక్షించారు. ఆదివారం అనంతపురం నగరంలోని ఆర్టీవో ఆఫీస్ రోడ్ లో ఉన్న మీనాక్షి సమ్మిలిత వికాస కేంద్రంను జిల్లా కలెక్టర్ డాక్టర్ వినోద్ కుమార్.వి, ఐ.ఏ.ఎస్ సందర్శించారు. ఈ సంస్థలో చదువుతున్న అంధ, అనాధ బాలికల క్షేమ సమాచారాలను, అన్ని సదుపాయాలను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఇటీవల వెలువడిన ఇంటర్మీడియట్ ఫలితాల వివరాలను జిల్లా కలెక్టర్ స్వయంగా అడిగి తెలుసుకున్నారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ మీనాక్షి సమ్మిలిత వికాస కేంద్రం సంస్థ ద్వారా లబ్ధి పొందుతున్న బాలికలను అభినందిస్తూ, వారు ఇంకా భవిష్యత్తులో మంచి స్థాయికి రావాలన్నారు. ఈ సంస్థ చేస్తున్న సేవలను అభినందిస్తూ మరిన్ని సేవలు ఇంకను ఈ సమాజానికి అందించవలసిందిగా కోరారు. ఈ సంస్థకు ప్రభుత్వం తరఫున, జిల్లా యంత్రాంగం తరఫున ఎటువంటి సహాయం కావాలన్నా సంప్రదించిన వెంటనే వారికి తగురీతిలో సౌకర్యాలు కల్పిస్తామని తెలిపారు. సంస్థ కోరిన విధంగా వారికి ప్రభుత్వ నిబంధనల మేరకు భవన నిర్మాణం కోసం అవసరమైన స్థలాన్ని కేటాయించడం జరుగుతుందన్నారు. వారం రోజుల లోపల ఇందుకు సంబంధించిన ప్రతిపాదనలు సిద్ధం చేసి పంపించేందుకు చర్యలు తీసుకోవాలని సంబంధిత అధికారులను జిల్లా కలెక్టర్ ఆదేశించారు. ఈ కార్యక్రమంలో అనంతపురం ఆర్డిఓ కేశవ నాయుడు, విభిన్న ప్రతిభావంతుల సంక్షేమ శాఖ అధికారి వినోద్, సంస్థ నిర్వాహకులు రవికాంత్ రమణ మరియు టీచర్ వెంకటనారాయణ, తదితరులు పాల్గొన్నారు.

## సమస్యలు పరిష్కారానికి పిజిఆర్ఎస్ కార్యక్రమం



**మాడుగుల ఏప్రిల్ 27 నవభూమి** : మండలం లోని సమస్యలను పరిష్కారానికి పి జి ఆర్ ఎస్ కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు తహసీల్దార్ కె.రమాదేవి శనివారం తెలిపారు.ప్రతి సోమవారం గ్రీవెన్స్ లో వచ్చే సమస్యలను పరిశీలించి , వాటి పరిష్కారానికి పి జి ఆర్ ఎస్ కార్యక్రమం నిర్వహించడం జరుగుతుందని అన్నారు. గ్రీవెన్స్ భాగంగానే ఈ శనివారం 4 సమస్యలను పరిస్కరించినట్లు ఆమె తెలిపారు.మాడుగుల కు చెందిన రెండు భూ సమస్యలను , గాథిరాయి కి చెందిన రెండు భూ సమస్యలను పరిష్కరించిన ఆమె తెలిపారు.ఈ కార్యక్రమం లో ఎంపిడిఓ కె.అప్పారావు , ఎస్.ఐ నారాయణరావు తదితరులు పాల్గొన్నారు.

## స్థానిక సంస్థల ఎన్నికలకు కృషి చేయాలి: జగ్గారావు



**మాడుగుల ఏప్రిల్ 27 నవభూమి** : టీడీపీ మండల అధ్యక్షుడు అద్దేపల్లి జగ్గారావు ఆధ్వర్యం లో సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రానున్న స్థానిక సంస్థల ఎన్నికల్లో టీడీపీ విజయానికి కృషి చేయాలని మండల అధ్యక్షుడు అద్దేపల్లి జగ్గారావు పిలుపునిచ్చారు.రానున్న స్థానిక సంస్థల ఎన్నికల్లో టీడీపీ విజయం సాధించాలంటే గ్రామ కమిటీ సమిష్టిగా పని చేయాలని సూచించారు.కావున ప్రతి ఒక్కరు సమిష్టిగా పార్టీ విజయానికి కృషి చేయాలని కోరారు.ఈ కార్యక్రమం లో మార్కెట్ కమిటీ చైర్మన్ పుప్పాల అప్పలరాజు , మండల కార్యదర్శి దేముడు , పార్టీ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## జూన్ 3న మాడుగుల మోద కొండమ్మ పండుగ



**మాడుగుల** : ఉత్తరాంధ్ర జిల్లాల ఆరాధ్య దైవం మాడుగుల ఇలవేల్పు అయినటువంటి శ్రీ శ్రీ శ్రీ మోద కొండమ్మ అమ్మవారి పండుగ మహెూత్సవం జూన్ 3 వ తేదీన అత్యంత వైభవంగా నిర్వహిస్తున్నట్లు ఆలయ కమిటీ చైర్మన్ పుప్పాల అప్పల రాజు శనివారం తెలిపారు.గత ఏడాది కంటే ఈ ఏడాది అమ్మవారి పండగ మహెూత్సవం అత్యంత ఘనంగా నిర్వహిస్తామని చెప్పారు.దీని కోసం ప్రజలందరూ సహకారం అందించాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ ప్రతినిధులు దంగేటి సూర్యారావు , శ్రీనాథు శ్రీనివాస రావు , ఉత్సవ కమిటీ ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

## చలో ఏలూరు దళిత సేన సింహగర్జన ధర్నాకార్యక్రమాన్ని విజయవంతం చేయాలి

### దళిత సేన వ్యవస్థాపక అధ్యక్షులు జిజ్జువరపు రవి ప్రకాష్ పిలుపు

**దెందులూరు ఏప్రిల్ 27 నవభూమి** తూర్పుగోదావరి జిల్లా నల్లజర్లమండలం ఆవపాడు గ్రామంలో తూర్పుగోదావరి జిల్లా దళిత సేన ముఖ్య నాయకుల సమావేశంలో "చలో ఏలూరు దళిత సేన సింహ గర్జన "గోడ పత్రికలను దళిత సేన వ్యవస్థాపక అధ్యక్షులు జిజ్జువరపు రవి ప్రకాష్ ఆవిష్కరించడం జరిగింది ఈ సందర్భంగా రవి ప్రకాష్ మాట్లాడుతూ 1) రాష్ట్రంలోని ఎస్సీ ఎస్టీ బీసీ బడుగు బలహీన వర్గాల వారు పూర్వం నుండి నేటి వరకుసాగు చేసుకునే బండి దారి భూములు గయ్యాలి భూములు అటవీ భూములు కు సాగు పట్టాలు మంజూరు చేయాలని 2) సంక్షేమ పెన్షన్ లైన డప్పు కళాకారులు చర్మకారులు మరియు వృద్ధాప్య పెన్షన్లు అర్హులైన వారికి మంజూరు చేయాలని వీరి పెన్షన్లను 6000 కు పెంచాలని 3) ఎస్సీ ఎస్టీ అట్రాసిటీ చట్టాన్ని రాష్ట్ర ప్రభుత్వం పరిరక్షించాలని ఈ న్యాయబద్ధమైన అంశాలను రాష్ట్ర ప్రభుత్వం పరిష్కరించాలనిది05 - 05- 2025వ తేదీ ఉదయం 10 గంటలకు ఏలూరు జిల్లా కలెక్టరేట్ వద్ద చలో ఏలూరు దళిత సేన సింహగర్జన ధర్నా కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు తెలిపారు గోడ పత్రికలు ఆవిష్కరణలో పాల్గొన్నవారు తూర్పుగోదావరి జిల్లా దళిత సేన గౌరవ అధ్యక్షులు దొండపాటి మాణిక్యాలరావు మరియు నల్లజర్ల మండల దళిత సేన అధ్యక్షులు మిర్యాల ఆశీర్వాదం జాన్ నల్లజర్ల మండల చర్మకారుల అధ్యక్షులు దొండపాటి సువర్ణ రాజు ఆవపాడు గ్రామ అధ్యక్షులు ఇల్లందుల యేసు సింగరాజుపాలెం గ్రామ అధ్యక్షులు పెదపాటి వెంకటేష్ మరియు ఉపాధ్యక్షులు మిర్యాల విజయకుమార్ చిన్న వెళ్లమిల్లి గ్రామ అధ్యక్షులు మిర్యాల రాజు కార్యకర్తలు పాల్గొన్నారు



# 139వ మే డేని జయప్రదం చేయండి

కాశినాయన ఏప్రిల్ 27 (నవభూమి) మే 1వ తేదీన పోరుమామిళ్ల పట్టణంలో జరగబోయే 139వ మేడే కార్యక్రమంలో కార్మికులందరూ అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని ఏఐటియుసి మండల అధ్యక్షులు పీరయ్య , మండల సహాయ కార్యదర్శి కేశవ లు ఏఐటీయూసీ కార్యాలయంలో కార్మికులకు పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, కేంద్రంలో బిజెపి కూటమి అయిన ఎన్ డి ఏ ప్రభుత్వం మూడోసారి అధికారంలోకి వచ్చి కార్పొరేట్ శక్తులకు అనుకూలంగా మలుచుకుని కార్మికులు ప్రాణాలు అర్పించి సాధించుకున్న 44 చట్టాలను నాలుగు కోట్లుగా మార్చి కార్మికుల జీవితాలతో చెలగాడటం సరైనది కాదన్నారు .ఈ చట్టాల కారణంగా కార్మికుల పని గంటలు పెరిగి, వారు ఇంతవరకు సాధించుకున్న ఎనిమిది గంటల పని దినం, కనీస వేతన చట్టాలు కోల్పోయే ప్రమాదం ఏర్పడిందని ఈ నిరంకుశ ప్రభుత్వ విధానాలను ప్రతి ఒక్క ఉద్యోగ ఉపాధ్యాయ కార్మికుడు వ్యతిరేకించాలని అన్నారు. అలాగే ఈ మేడే కార్యక్రమానికి ఆటో , హమాలి, తోపుడు బండ్లు, పంచాయతీ వర్కర్లు, ఆశ ,అంగన్వాడి, మధ్యాహ్న భోజనం, సివిల్ సప్లై హమాలీ, భవన నిర్మాణం , విద్యుత్ కార్మికులు పాల్గొని విజయవంతం చేయాలని వారు కోరారు ఈ కార్యక్రమంలో సుధాకర్, సుబ్బు, కాశీం , తదితరులు పాల్గొన్నారు




# పడమటి నాయుడు పల్లి సచివాలయం సిబ్బందులు ఉన్నారా ...?లేరా..?

### అధికారుల కోసం ఎదురుచూపులు, పడిగాపులు

**మర్రిపాడు,(నవభూమి)** మర్రిపాడు మండలంలోని పడమటి నాయుడుపల్లి గ్రామంలోని సచివాలయం పై అధికారుల అజమాయిషీ పూర్తిగా కోరవడింది అన్న ఆరోపణలు ఇటీవల కాలంలో అధికమయ్యాయి. సచివాలయాల సిబ్బంది సమయపాలన పాటించడం లేదని ఎవరు ఏ సమయంలో సచివాలయంలో ఉంటారో, ఎవరు గైర్హాజరావుతారో తెలియని అయోమయ పరిస్థితిని పడమటి నాయుడుపల్లి పంచాయితీ ప్రజలు ఎదుర్కొంటున్నారు. గ్రామంలోని సచివాలయంలో సిబ్బంది విధులు పట్ల ఇప్పటికే పలుదఫాలు గైర్హాజర్ కావడం మరియు తగినంత సిబ్బంది ముఖ్యం గా రెగ్యులర్ డిజిటల్ అసిస్టెంట్ లేకపోవడం పై అధికారులకు ఫిర్యాదు చేసినా ఎటువంటి ఫలితం లేదు. శనివారం సర్టిఫికెట్ కోసం సచివాలయం చేరుకున్న పలువురు ప్రజలు గంటలు తరబడి ఎదురుచూసినప్పటికీ ఎవరూ రాకపోవడం మధ్యాహ్నం సమయంలో సచివాలయం తలుపులు తాళాలు వేసి సిబ్బంది అందరూ వెళ్ళిపోవడం ఒక పక్క వడగాల్పులతో సచివాలయం వద్ద ప్రజలు ఎండలో తీవ్ర ఇబ్బందులకు గురయ్యారు. ఫోన్లో సంప్రదించినప్పటికీ సిబ్బంది ఫోన్ పనిచేయకపోవడంతో ప్రజలు నిరాశగా వెను తిరిగారు. ఇటీవల కాలంలో మూడురోజులుగా సచివాలయం తలుపులు మూసుకుని పనిచేయకపోవడంతో ప్రజల నిరాశగా వెనుతిరుగుతున్నారని ఆవేదన వ్యక్తం చెసారు. డిఎస్సీ పరీక్షకు హాజరుకావాలని కొందరు విద్యార్థులు దరఖాస్తు కోసం వరుసగా మూడు రోజులు మధ్యాహ్నం సమయంలో వెళ్లినా సిబ్బంది ఉండడం లేదని ఈ విషయమై స్థానిక ఎంపిడిఓ కు ఫోన్ ద్వారా పలువురు ఫిర్యాదు చేసినట్లు సమాచారం అధికారులు ఇప్పటికైన స్పందించి సచివాలయం లో సర్కారు సేవలు ప్రజలకు సక్రమంగా అందే విదంగా చూడాలని గ్రామస్తులు కోరుతున్నారు.

# మాజీ సైనిక సంక్షేమ సంఘానికి రాష్ట్ర ప్రధాన కార్యదర్శిగా డాక్టర్ సూరెడ్డి శివకుమార్





**బాపట్ల – నవభూమి :** విశాఖపట్టణం ద్వారకానగర్ లోని విశాఖ పబ్లిక్ లైబ్రరీ హాల్ నెంబర్ 2 లో ఆంధ్రప్రదేశ్ ఎక్స్ నావెల్ వెల్ఫేర్ అసోసియేషన్ వారి ఆధ్వర్యంలో నావెల్ అసోసియేషన్ గౌరవాధ్యక్షులు గా బాధ్యతలు నిర్వహిస్తూ, ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్ర మాజీ సైనిక సంక్షేమ సంఘానికి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి గా డాక్టర్ సూరెడ్డి శివకుమార్ ఎన్నుకోబడిన సందర్భంగా నావెల్ సభ్యులు ఏర్పాటు చేసిన సన్మాన సత్కార సభ లో ముఖ్య అతిథిగా రాష్ట్ర మాజీ సైనిక సంక్షేమ సంఘం అధ్యక్షులు తాంద్ర సాంబశివరావు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ముఖ్య అతిథులు తాంద్ర సాంబశివరావు మాట్లాడుతూ విద్యావంతుడుగాను కార్యసాధకుడిగాను పేరుగాంచిన ప్రముఖ న్యాయవాది డాక్టర్ సూరెడ్డి శివకుమార్ లాంటి క్రమశిక్షణ కలిగిన సీనియర్ మాజీ సైనికుడు రాష్ట్రానికి జరిగిన ఎన్నికలలో ముఖ్య బాధ్యత అయినటువంటి ప్రధాన కార్యదర్శి గా గెలవటం శుభ పరిణామం అని కొనియాడారు. ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర మాజీ సైనిక సంక్షేమ సంఘం ఏర్పాటుకు మొదటి నుండి సంపూర్ణ మద్దతు తెలిపిన నావెల్ అసోసియేషన్ సభ్యులకు నమస్కారాలు తెలిపారు. రాష్ట్ర ప్రధాన కార్యదర్శి సూరెడ్డి శివకుమార్ తో పాటు రాష్ట్ర అధ్యక్షునిగా ఎన్నుకోబడిన తరువాత మొదటి సారి విశాఖపట్నం వచ్చిన తాంద్ర సాంబశివరావు ను కూడా ఘనంగా సన్మానించిన ఆంధ్ర ప్రదేశ్ మాజీ నావెల్ అసోసియేషన్ సభ్యులు. పెహల్గాం ఉగ్రవాదుల దాడిలో నావెల్ ఆఫీసర్ వినయ్ నర్వాల్ తో పాటు అసువులు బాసిన భారతీయులకు నివాళులు అర్పించి భారతమాతకు జేజేలు పలికారు. సభాకర్యక్రమానికి అధ్యక్షత నావెల్ అసోసియేషన్ అధ్యక్షత షేక్ రబ్బానీ పాషా వహించగా, పాపారావు, యం రామకృష్ణారావు, డాక్టర్ విజయ్ కృష్ణా రావు, బి వాసుదేవరావు, బి మహేష్, మస్తాన్ వలి రమేష్, నళినీ గోవింద్, జి వి సురేష్, కే లోకేష్ రావు మొదలగు మాజీ సైనికులు పాల్గొన్నారు.

# పుట్టలమ్మ అమ్మ వారి తిరునాళ్లు మహోత్సవంలో నామన

**బాపట్ల – నవ భూమి :** యాజలి గ్రామ దేవత శ్రీ పుట్టలమ్మ అమ్మ వారి తిరునాళ్లు మహోత్సవం లో భాగంగా బాపట్ల నియోజకవర్గ జనసేన పార్టీ సమన్వయకర్త నామన వెంకట శివన్నారాయణ గారిని గ్రామ పార్టీ అధ్యక్షులు తోట శ్రీనివాసరావు, ఇక్కుర్తి చక్రపాణి మరియు కమిటీ సభ్యులు,జనసేన నాయకులు సాధారంగా ఆహ్వానించి దుశ్యాలువతో సన్మానించి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమం లో ఉమ్మడి గుంటూరు జిల్లా లీగల్ సెల్ మరియు బాపట్ల ఏరియా హాస్పిటల్ డెవలప్మెంట్ సభ్యురాలు జిడుగు విజయమాధురి, ఊస మాధవి, అకిశెట్టి నాగమల్లేశ్వరి, ఊస ప్రసాద్, జిడుగు రాజేష్, గండూరి మోహన్, సిగిరిశెట్టి సంజయ్ నాయుడు, గ్రామస్థులు,జనసేన నాయకులు, కార్యకర్తలు వీర మహిళలు తదితరులు పాల్గొన్నారు.



## చెన్నై కొత్తపల్లిలో బిజెపి

# మండల విస్తృత స్థాయి సమావేశం



**అనంతపురం ఏప్రిల్ 27 నవభూమి** చెన్నై కొత్తపల్లి మండల కేంద్రంలో బిజెపి మండల పార్టీ విస్తృతస్థాయి సమావేశం నిర్వహించడం జరిగింది. ముందుగా మన్కీ బాత్ కార్యక్రమాన్ని ఆ తర్వాత విస్తృతస్థాయి సమావేశాన్ని నిర్వహించడం జరిగింది .ఈ కార్యక్రమానికి మండల అధ్యక్షుడు అయినటువంటి కుంటిమద్ది శివమూర్తి అధ్యక్షత వహించారు .అలాగే బిజెపి ప్రముఖులు జిల్లా అధ్యక్షులు కొనగొండ్ల రాజేష్, రాప్తాడు అసెంబ్లీ కన్వీనర్ చైతన్య కిషోర్, సీనియర్ నాయకులు ఓలేటి రత్నమయ్య, జిలకర ఆంజనేయులు మండల ప్రధాన కార్యదర్శి చంద్రశేఖర్ రెడ్డి ,కిసాన్ మోర్చా అధ్యక్షులు నారాయణరెడ్డి పాల్గొన్నారు. ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి ముందుగా రాప్తాడు అసెంబ్లీ కన్వీనర్ చైతన్య కిషోర్ మాట్లాడుతూ బూత్ కమిటీలను ఏర్పాటు చేసుకొని భారతీయ జనతా పార్టీని మండలంలో బలోపేతం చేయాలని కార్యకర్తలకు పిలుపునిచ్చారు. మండలంలో పార్టీ పటిష్టంగా ఉంటేనే సంస్థాగతంగా మనం బలంగా ఉంటామని వారు తెలియజేశారు. సీనియర్ నాయకులు ఓలేటి రత్నయ్య మాట్లాడుతూ మనం కూటమి ప్రభుత్వంలో ఉన్న ఎక్కడ ఉన్నా తప్పు ఎక్కడ జరిగినా ప్రజలకు అండగా ఉండాలి వారి సమస్యలను మనం అధికారులు దృష్టికి తీసుకు వెళ్తూ పార్టీని గ్రామస్థాయిలో అభివృద్ధి పరచుకోవాలని తెలియజేశారు, జిల్లా అధ్యక్షులు కొనకొండ్ల రాజేష్ మాట్లాడుతూ బిజెపి పార్టీని 1980 సంవత్సరంలో ఏర్పాటుచేసిన తరువాత వచ్చిన ఎలక్షన్ లో రెండు సీట్లు మాత్రమే పరిమితం అయింది .ఒకటి ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ నుంచి మరొకటి గుజరాత్ నుంచి గెలుపొందడం జరిగింది. అప్పుడు పలు పార్టీలు హేళన చేసాయి. కానీ నేడు అదే బీజేపీ పార్టీ కూటమి ద్వారా సొంతంగా కలిపి 20 రాష్ట్రాల్లో అధికారంలో ఉంది. గత 25 సంవత్సరాలుగా ఢిల్లీలో ప్రాంతీయ అధికారంలో అధికారంలో ఉంటే ఆ పార్టీలను బిజెపి పార్టీ ఓడించి నేడు ఢిల్లీలో కూడా కాషాయం జెండా ఎగరవేయడం జరిగిందన్నారు. ఢిల్లీలో బిజెపికి చెందిన మహిళను ముఖ్యమంత్రి చేయడం జరిగింది అన్నారు. ఓటమి గెలుపు సహజమని ఆంధ్రప్రదేశ్లో కూడా ప్రతి గ్రామంలో బిజెపి పార్టీని బలోపేతం చేయాలన్నారు. ప్రతి కార్యకర్త ఓటమికి కుంగిపోకుండా తమ పని తాను చేసుకుంటూ పార్టీ బలోపేతం చేస్తూ వారానికి ఒక సారి మండల స్థాయి మీటింగ్లు ఏర్పాటు చేసుకొని మండలం లో ఉన్న సమస్యలను ఎప్పటికప్పుడు అధికారుల దృష్టికి తీసుకు వెళ్తూ సమస్యలను పరిష్కరింపజేస్తూ పార్టీ బలోపేతానికి కృషి చేయాలని పిలుపునిచ్చారు. చెన్నేకొత్తపల్లి మండలంలో బిజెపి పార్టీని బలోపేతం చేయాలని అలా చేయాలంటే ముందుగా మండల కమిటీలను క్రియాశీలక సభ్యత్వాలను బూతు కమిటీలను పూర్తి చేయాలని వారు కార్యకర్తలకు సూచించారు .చివరగా పహల్గాంలో తీవ్రవాదుల చేతిలో చనిపోయిన వారికి శ్రద్ధాంజలి ఘటిస్తూ రెండు నిమిషాలు మౌనం పాటించారు. ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్షులు కొనగొండ్ల రాజేష్, రాప్తాడు అసెంబ్లీ కన్వీనర్ రావుల చైతన్య కిషోర్, సీనియర్ నాయకులు ఓలేటి రత్నమయ్య, జిలకర ఆంజనేయులు, మండల అధ్యక్షుడు కుంటిమద్ది శివమూర్తి, మండల ప్రధాన కార్యదర్శి వన్నా చంద్రశేఖర్ రెడ్డి, కిసాన్ మోర్చా అధ్యక్షులు వన్నా నారాయణరెడ్డి, రామగిరి మండలాధ్యక్షుడు శ్రీనాథ్ కార్యకర్తలు శివయ్య, వెంకట్రాంరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# ఏలూరి కంటి వైద్య శిబిరానికి విశేష స్పందన

- కంటి పరీక్షలకు భారీగా తరలివచ్చిన ప్రజలు
- కిక్కిరిసిన ఎమ్మెల్యే ఏలూరి క్యాంపు కార్యాలయం
- ఏ ఒక్కరికి కంటి సమస్యతో బాధపడకూడదు
- లక్ష మందికి ఉచిత కంటి వైద్య శిబిరమే లక్ష్యం









**మార్టూరు, ఏప్రిల్ 27 (నవభూమి)** ఎమ్మెల్యే ఏలూరి సాంబశివరావు సారథ్యంలో నిర్వహించిన ఉచిత మెగా కంటి వైద్య శిబిరానికి విశేష స్పందన లభించింది. ఆదివారం ఎమ్మెల్యే ఏలూరి క్యాంప్ కార్యాలయంలో నోవా అగ్రి గ్రూప్, ఏలూరి చారిటబుల్ ట్రస్ట్, గ్రీన్ స్పార్క్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో శంకర్ కంటి ఆసుపత్రి సౌజన్యంతో ఉచిత మెగా కంటి వైద్య శిబిరం నిర్వహించారు. ఎమ్మెల్యే ఏలూరి సాంబశివరావు ఆదేశాల మేరకు క్యాంపు కార్యాలయ ప్రతినిధులు భారీ ఏర్పాట్లు చేశారు. ప్రత్యేక షామియానాలు, మహిళలకు పురుషులకు వేరువేరుగా ప్రత్యేక కౌంటర్లు ఏర్పాటుచేసి మంచినీటి సౌకర్యం భోజన సదుపాయం కల్పించారు. ఉదయం ఏడు గంటల నుంచి ప్రజలు పెద్ద ఎత్తున బారులు తీరారు. ఉచిత కంటి వైద్య శిబిరానికి వెయ్యి మంది హాజరు కాగా బీపీ షుగర్ రక్త పరీక్షలు నిర్వహించారు. అనంతరం పురుషులకు మహిళలకు వేరువేరుగా ఉచిత కంటి పరీక్షలు నిర్వహించారు. వీరిలో 325 మందిని కంటి ఆపరేషన్లకు వైద్యులు రిఫర్ చేశారు. తొలుత స్వర్గీయ నందమూరి తారక రామారావు విగ్రహానికి, ఏలూరి నాగేశ్వరరావు చిత్రపటాలకు పూలమాలవేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా జరిగిన సభలో పలువురు వ్యక్తులు మాట్లాడారు. నియోజకవర్గంలో ఏ ఒక్కరు కంటి సమస్యతో బాధపడకూడదని లక్ష్యంతో ఎమ్మెల్యే ఏలూరి ప్రతి నెల ఉచిత కంటి వైద్య శిబిరాలు నిర్వహిస్తున్నారని పేర్కొన్నారు. నిరంతర ప్రజా సేవకుడిగా ప్రజలకు వైద్యం అందిస్తూ వైద్య ప్రదాతగా నిలుస్తున్నారని కొనియాడారు. రాజకీయాలకతీతంగా ఎమ్మెల్యే ఏలూరి ప్రతినిత్యం ప్రజల కోసం ఏదో ఒక సేవా కార్యక్రమాలు చేస్తూ ప్రజలకు చేరువయ్యాడని కొనియాడారు. ప్రజా శ్రేయస్సు లక్ష్యంగా ఎమ్మెల్యే ఏలూరి చేస్తున్న సేవలు చరిత్రలో నిలిచిపోతాయన్నారు. రాజకీయాలకు రాకముందు నుంచి నిరంతరం ప్రజాసేవకు అంకితమై ప్రజల మెచ్చిన నాయకుడిగా ఎమ్మెల్యే ఏలూరి ఎదిగారని గుర్తు చేశారు. ప్రజల ఆశీస్సులతో ఎమ్మెల్యే ఏలూరి హ్యాట్రిక్ విజేతగా నిలిచారని, ఎన్నికల సమయం వరకే రాజకీయాలు చేస్తూ తర్వాత ప్రజలందరూ తనవాళ్లుగా ఏ సమస్య వచ్చిన ప్రజలకు అండగా నిలుస్తున్నారని పేర్కొన్నారు. లక్ష మందికి ఉచిత కంటి వైద్య శిబిరాలు లక్ష్యంగా ఎమ్మెల్యే ఏలూరి పనిచేస్తున్నారని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ బాపట్ల పార్లమెంట్ ఉపాధ్యక్షులు తొండేపు ఆదినారాయణ,మార్టూరు మండల పార్టీ అధ్యక్షులు తాటి నాగేశ్వరరావు, తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు కామేపల్లి హరిబాబు, మైనారిటీ సెల్ రాష్ట్ర కార్యవర్గ కార్యదర్శి షేక్ అబ్దుల్ రజాక్, తెలుగు యువత పర్చూరు నియోజకవర్గ అధ్యక్షుడు ఫరూక్, తెలుగుదేశం పార్టీ నాయకులు శివ నాగేశ్వరరావు శివ, ఉప సర్పంచ్ సాదినేని రంగారావు, కొత్తపల్లి మధు, కోటా కృష్ణ, తదితరులు పాల్గొన్నారు.

# పదోతరగతిలో ఉత్తమఫలితం సాధించిన హీనాకు శుభాకాంక్షలు

**కందుకూరు, ఏప్రిల్ 27 (నవభూమి)** మట్టిలో మాణిక్యాలను వెలికితీస్తున్న నాగార్జున పబ్లిక్ స్కూల్ యాజమాన్యానికి అభినందనలు తెలియజేసిన ముస్లిం ఐక్యవేదిక, జాషువా సాహిత్య సాంస్కృతిక సంస్థ, దమ్మచక్ర ఫౌండేషన్ నాయకులు ఇటీవల జరిగిన పదో తరగతి పరీక్షా ఫలితాల్లో అత్యున్నతమైనటువంటి ర్యాంక్ సాధించిన మైనారిటీ బాలిక షేక్ హీనాను 600/ 589 మార్కులు సాధించిన సందర్భముగా స్కూలు ఆవరణంలో కలిసి అభినందనలు తెలియజేయడం జరిగినది. ఈ సందర్భంగా ముస్లిం ఐక్యవేదిక నియోజకవర్గం అధ్యక్షులు షేక్ మహబూబ్ బాషా మాట్లాడుతూ పేద మైనారిటీ వర్గ బాలికలను చదువుల్లో రాణించే విధంగా ప్రోత్సహించి రాష్ట్రస్థాయి ర్యాంకులను సాధించే విధంగా కృషి చేస్తూ మట్టిలో మాణిక్యాలను వెలికి తీస్తున్నారని స్కూల్ డైరెక్టర్ షాలిని రెడ్డిని అభినందిస్తూ భవిష్యత్తులో ఉన్నత స్థాయికి ఎదిగి సమాజానికి,సామాజిక వర్గానికి సేవలు చేయాలని ఉత్తమ ఫలితాలు సాధించిన ర్యాంకర్ ఎస్.కె హీనాకు శుభాకాంక్షలు తెలియజేస్తూ బహుమతిని అందించారు . దమ్మచక్ర ఫౌండేషన్ అధ్యక్షులు గాండ్ల హరిప్రసాద్ మాట్లాడుతూ విద్య విజ్ఞానాన్ని అందిస్తుందని చదువుతోనే అన్ని సమస్యలు పరిష్కారం అవుతాయని డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ జీవిత చరిత్ర పుస్తకాన్ని బహుకరించారు. జాషువా సాహిత్య సాంస్కృతిక సంస్థ కార్యదర్శి చనమాల కోటేశ్వరరావు మాట్లాడుతూ తల్లిదండ్రులతో పాటు గురువులకు మంచి పేరు తెచ్చే విధంగా ఉత్తమ ఫలితం సాధించిన హీనా భవిష్యత్తులో ఉన్నత శిఖరాలు అధిరోహించాలని దుశ్యాలువాతో డైరెక్టర్ షాలిని రెడ్డిని,హీనాను సంయుక్తంగా సత్కరించారు. రిటైర్డ్ సబ్ ఇన్స్పెక్టర్ షేక్ షబ్బీర్ అహ్మద్ పూల గుత్తెను అందించి శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో సయ్యద్ ఉస్మాన్, లాలు, మిలిటరీ రియాజ్, షేక్ ఖాజా హుస్సేన్, ఎస్.డి.పి.ఐ మౌలానా అసదుల్లా, యస్. కె.మదర్, అలంకార్ జహంగీర్, షేక్.జిలాని, టైలర్ మహబూబ్ బాషా, షేక్.జహంగీర్ మలాంగ్, షేక్ రఫీ, న్యాయవాది ముప్పవరపు కిషోర్, యాజమాన్యం మర్రెడ్డి, కరణం శ్రీనివాసరావు, ఉపాధ్యాయులు షేక్ సోఫియా, షేక్ షాహినా తదితరులు పాల్గొన్నారు. రోబోటిక్ ల్యాబ్ ను సందర్శించి విద్యార్థులకు శాస్త్ర సాంకేతిక జ్ఞానాన్ని అందించటానికి చేస్తున్న కృషిని ప్రశంసించారు.



# ఉగ్రవాద ఉన్మాదాన్ని నిరసిస్తూ కొవ్వొత్తుల ర్యాలీ





**కాశినాయన ఏప్రిల్ 27 (నవభూమి)**జమ్ముకాశ్మీర్ లోని పహల్గామ్ నందు అమాయకులైన పర్యాటకులను పొట్టన పెట్టుకున్న ఉగ్రవాద ఉన్మాదాన్ని నిరసిస్తూ,మృతులకు క్రొవ్వొత్తుల ర్యాలీతో నివాళులు అర్పించడమైనది. ఆదివారం సాయంత్రం ప్రగతి స్వచ్ఛంద సేవాసంస్థ ప్రతినిధి డి.శ్రీనివాసులు ఆధ్వర్యంలో పోరుమామిళ్ల పట్టణంలోని అంబేద్కర్ సర్కిల్ నుండి గాంధీ బొమ్మ వరకు నిరసన ర్యాలీ నిర్వహించారు. ఈ నిరసన ర్యాలీలో ఉగ్రవాదులకు, ఉగ్రవాదాన్ని పెంచి పోషిస్తున్న దేశాలకు వ్యతిరేకంగా నినాదాలు చేస్తూ, ఉగ్రవాదాన్ని తుదముట్టించాలని, ఉగ్రవాదులను ఉరి తీయాలని ముక్తకంఠంతో ప్రభుత్వానికి సంఘీభావం ప్రకటించారు. గాంధీబొమ్మ సర్కిల్ లో మానవహారం చేపట్టి, క్రొవ్వొత్తులు వెలిగించి, మృతులకు నివాళులు అర్పిస్తూ,రెండు నిమిషాలు మౌనం పాటించారు. తదనంతరం నిరసన ర్యాలీలో పాల్గొన్న ప్రతినిధులు మాట్లాడుతూ,ప్రజల ఐక్యత ను విచ్ఛిన్నం చేయాలని మతోన్మాద శక్తులు చెలరేగిపోతున్నాయని, శాంతి,సంతోషాలతో వర్ధిల్లాల్సిన మన పిల్లల భవిష్యత్తు ను అలజడి, అశాంతి లోకి నెడుతున్న ఉగ్రవాదంపై ప్రభుత్వం ఉక్కుపాదం మోపాలన్నారు. ఇలాంటి పరిస్థితులలో దేశప్రజలంతా ఐకమత్యంతో ఒక్కతాటిపై ముందుకు సాగాలన్నారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయ సంఘ రాష్ట్ర నాయకులు రమణారెడ్డి , డిసిసి అధ్యక్షురాలు విజయజ్యోతి , సర్పంచ్ లు యనమల సుధాకర్, చిత్తారవిప్రకాష్ రెడ్డి, డాక్టర్స్ అసోసియేషన్ అధ్యక్షుడు డాక్టర్ కళ్యాణ్ చక్రవర్తి, మైనార్టీ నాయకులు రాజీవ్ భాష, బిజెపి నాయకులు రమణాచారి, జనసేన నాయకులు సిద్ధు, సిపిఐ నాయకులు పిడుగు మస్తాన్, ఆర్ఎస్ఎస్ నాయకులు బాలరంగయ్య, టిడిపి సీనియర్ నాయకులు రామసుబ్బారావు, వివేకానంద ఫౌండేషన్ అధ్యక్షులు రామక్రిష్ణారెడ్డి, ఉపాధ్యాయసంఘ నాయకులు సుబ్రమణ్యం, చెన్నయ్య, క్రిష్ణారెడ్డి, వెంకటరామిరెడ్డి, చంద్రశేఖర్, బాలరాజు, క్రిష్ణారెడ్డిఎక్స్ ఆర్మీ, వెంకటయ్య,మానవ హక్కుల సంఘం నాయకులు గంగన్న మరియు స్వచ్ఛంద సంఘాల ప్రతినిధులు, పురప్రముఖులు మహిళలు,విద్యార్థిసంఘాలు తదితరులు పెద్దఎత్తున పాల్గొన్నారు.

# బాపట్లలో రన్నింగ్ ట్రైన్ ఎక్కుతున్న వ్యక్తికి తీవ్ర గాయాలు






**బాపట్ల – నవభూమి :** శనివారం అర్ధరాత్రి షార్వాన్ అనే వ్యక్తి చీరాల నుండి ఖమ్మం సింహపురి ట్రైన్ కి వెళ్తుండగా బాపట్ల రైల్వే స్టేషన్ లో దిగి వాటర్ పట్టుకుంటుండగా ట్రైన్ కదలడంతో షార్వన్ పరిగెత్తుకుంటూ ట్రైన్ ఎక్కుతున్న తరుణంలో ఫ్లాట్ ఫామ్ కు ట్రైన్ కు మధ్యలో కాలు పడి కాలుకు తీవ్ర గాయం,బాపట్ల జి ఆర్ పి యఫ్ కానిస్టేబుల్ పావని , ఆర్ పి యఫ్ పోలీసులు వెంటనే స్పందించి అతనిని గుంటూరు ఆసుపత్రికి తరలించడం జరిగింది.

# అంకితభావంతో పనిచేయండి

**పార్వతీపురం నవభూమి :** నూతనంగా ఎంపికైన అంగన్వాడీ కార్యకర్తలకు, ఆయాలకు ఎమ్మెల్యే బోనెల విజయచంద్ర శనివారం నియామక పత్రాలను పంపిణీ చేశారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ విధి నిర్వహణలో అంకితభావంతో పనిచేయాలని సూచించారు. వైకేఎం కాలనీలో ఉన్న టీడీపీ కార్యాలయంలో నూతనంగా ఎంపికైన అంగన్వాడీ కార్యకర్తలకు, ఆయాలకు ఆయన నియామక పత్రాలను అందించారు. ఈ కార్యక్రమంలో టీడీపీ సీనియర్ నాయకులు గొట్టాపు వెంకటనాయుడు, రౌతు వేణుగోపాల్నాయుడు, బోనుదేవి చంద్రమౌళి, 8వ వార్డు కౌన్సిలర్ కోరాడ నారాయణరావు, పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు. ముఖ్యమంత్రి సహాయ నిధి చెక్కులను ఎమ్మెల్యే బోనెల విజయచంద్ర శనివారం స్థానిక టీడీపీ కార్యాలయంలో పంపిణీ చేశారు. జిల్లా కేంద్రం 17వ వార్డుకు చెందిన కె.శ్రీనివాసరావుకు, అడ్డాపుశీల గ్రామానికి చెందిన చీపురుపల్లి ప్రదీప్లకు మంజూరైన చెక్కులను ఆయా కుటుంబ సభ్యులకు ఆయన అందించారు. టీడీపీ నాయకులు పాల్గొన్నారు.





# శాఖలవారీ ప్రోగ్రెస్ రిపోర్టులు ఏవీ?

**భామిని, నవభూమి :** శాఖల వారీగా ప్రోగ్రెస్ రిపోర్టులు ఏవీ అని ఎంపీడీవో సత్యంకు పాలకొండ ఎమ్మెల్యే నిమ్మక జయకృష్ణ ప్రశ్నించారు. శనివారం స్థానిక ఎంపీడీవో కార్యాలయంలో ఎంపీపీ తోట శాంతికుమారి అధ్యక్షతన నిర్వహించిన సర్వసభ్య సమావేశంలో ఆయన పాల్గొన్నారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ శాఖల వారీగా ప్రోగ్రెస్ రిపోర్డులు ఏవీ అని ఎంపీడీవోను ప్రశ్నించారు. ఇక నుంచి సమావేశంలో వివరాలు లేకుంటే ఊరుకునేది లేదని ఆగ్రహం వ్యక్తం చేశారు. వెలుగు శాఖపై ఏపీఎం ఎం.చక్రపాణి మాట్లాడుతూ నిరుద్యోగులకు రాయితీ రుణాలు ఇచ్చి, స్వయం ఉపాధి కల్పిస్తామని వివరించారు. దీనిపై ఎమ్మెల్యే ఆగ్రహం వ్యక్తం చేశారు. ఎంతమందికి అవగాహన కల్పించారని, ఎన్ని యూనిట్లు గుర్తించామని ప్రశ్నించారు. దీనిపై ఎంపీడీవో స్పందిస్తూ సభా ముఖంగా ప్రకటించారు. రెవెన్యూ శాఖపై చర్చించగా తహసీల్దార్ రాకపోవడంతో ఎమ్మెల్యే మండిపడ్డారు. రెవెన్యూ సదస్సుకు వచ్చిన దరఖాస్తులు ఎందుకు పరిష్కారం కాలేదని సర్వేయర్ రాజేష్, ఆర్ఐ మణి ప్రభకు ప్రశ్నించారు. రీ సర్వే భూములు జేసీ లాగిన్‌లో పరిష్కారం అవుతాయని, ఆర్ఐ బదులు చెప్పగా అర్జీదారుడు సమస్యలు మూడు వారాల్లో పరిష్కారం చేయకపోవడం ఏమిటని ఆగ్రహం వ్యక్తం చేశారు. ఇలా మరికొన్ని సమస్యలపై చర్చించారు.

## యాజలి గ్రామంలో పుట్టలమ్మ అమ్మవారి తిరుణాల మహోత్సవం





**బాపట్ల - నవభూమి :** యాజలి గ్రామంలో పుట్టలమ్మ అమ్మవారి తిరుణాల మహోత్సవం సందర్భంగా ఆప్త (యు ఎస్ ఏ ) వారి ఆధ్వర్యంలో యాజలి గ్రామంలో ఆదివారం పులిహోర మజ్జిగ పంపిణీ కార్యక్రమం జరిగింది, ఈ కార్యక్రమం ముఖ్యఅతిథిగా ఉమ్మడి గుంటూరు జిల్లా అధ్యక్షులు గాదె వెంకటేశ్వరరావు పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో బాపట్ల నియోజకవర్గ జనసేన నాయకులు విన్నకోట సురేష్ , ఇక్కుర్తి లక్ష్మీ నరసింహ , బాపట్ల నియోజకవర్గ జనసైనికులు కారుమూరి అంజేనేష్, పసుపులేటి మహేష్, పడమటి ధర్మారావు గౌడ్, విష్ణుమొలకల చంద్రమోహన్, మడసాని బాలాజీ, తిరుమలశెట్టి సాగర్, కంచర్లపల్లి నరేంద్ర, చిలకల సురేంద్ర, నరేష్,సాంబ సతీష్, కొల్ల కార్తీక్, జనసేన నాయకులు తదితరులు పాల్గొన్నారు..

## రోడ్డు ప్రమాదంలో ఒకరు మృతి.. మరోకరికి తీవ్రగాయాలు





**బాపట్ల - నవభూమి :** రోడ్డు ప్రమాదంలో ఒకరు మృతి చెందగా మరోకరు తీవ్రగాయాల్కెన సంఘటన సంఘటన బాపట్ల మండలం ముత్తాయపాలెం సమీపంలో శనివారం అర్ధరాత్రి జరిగింది. బాపట్ల పట్టణం పటేల్‌నగర్ రెండవ ల్కెనుకు చెందిన పెరుమాళ్ల అజయ్‌కుమార్, బాపట్ల మండలం రామ్‌నగర్‌కు చెందిన దండుప్రోలు కృపారావు కారులో రామ్‌నగర్ వెళుతుండగా ముత్తయపాలెం వద్ద కారు అదుపు తప్పి రోడ్డు పక్కన ఉన్న విద్యుత్తు స్థంబాన్ని బలంగా ఢీకొనటంతో స్థంభం విరిగిపోగా కారు ఫల్టీలు కొటింది. దీంతో దండుప్రోలు కృపారావు అక్కడికక్కడే మృతి చెందారు. తీవ్రగాయాల్కెన పెరుమాళ్ల అజయ్‌కుమార్‌ను స్థానికులు 108లో ఏరియా వైద్యశాలకు తరలించగా మెరుగైన చికిత్స కొసం చీరాల ప్రవేటు వైద్యశాలకు తరలించి చికిత్స పొందుతున్న తెలిసింది. ఈ ఘటనపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు పోలీసులు తెలిపారు.

## ప్రజా సమస్యల పరిష్కారమే ధ్యేయం



**గుమ్మలక్ష్మీపురం, (నవభూమి):** ప్రజా సమస్యలు పరిష్క రించడమే కూటమి ప్రభుత్వ ధ్యేయమని ప్రభుత్వ విప్, కురుపాం ఎమ్మెల్యే తోయక జగదీశ్వరి అన్నారు. శనివారం గుమ్మలక్ష్మీపురంలోని తన క్యాంప్ కార్యాలయంలో ఆమె ప్రజా దర్బార్ నిర్వహించారు. నియోజకవ ర్గంలోని వివిధ గ్రామాల నుంచి వచ్చిన ప్రజల నుంచి వినతిపత్రాలు స్వీకరించారు. సమస్యలను పరిష్కరించే విధంగా చర్యలు చేపట్టాలని ఆమె అధికారులకు ఆదేశించారు. ఈ కార్యక్రమంలో జనసేన సమన్వయకర్త కద్రక మల్లేశ్వరరావు, నాయకులు విప్లవకుమార్, సత్యంనాయుడు తదితరులు ఉన్నారు.

## ఇప్పటికీ మేమే మీతోడు!

**రాజాం (నవభూమి):** సాంకేతిక పరిజ్ఞానం ఎంత పెరిగినా.. ఖరీదైన ఏసీలు, కూలర్లు ఇళ్ల లోకి వచ్చి చేరుతున్నా.. సంప్రదాయ విసనకర్రలకు మా త్రం డిమాండ్ తగ్గలేదు. గ్రామీణ ప్రాంతాల్లో విద్యుత్ కోతల సమయంలో ఇవి ఎక్కువ ఉపయోగపడుతున్నాయి. పట్టణాల్లోనూ ఇటీవల అనేక మంది చేతుల్లో ఇవి కని పిస్తున్నాయి. వీటితో పాటు కొవ్వొత్తులకూ డిమాండ్ పెరిగింది. రోజు రోజుకూ ఎండ తీవ్రమవుతుండడం... ఉద యం పది గంటల నుంచే వేడిగాలులు పెరుగుతుండడంతో పాటు విద్యుత్ సరఫరాలో తరచూ ఏర్పడుతున్న అంత రాయంతో వీటికి డిమాండ్ పెరిగింది. ఒకప్పుడు రూపా యికో.... రెండు రూపాయలకో దొరికిన విసనకర్ర ధర నేడు రూ.15 నుంచి రూ.20 పలుకుతోంది. కొవ్వొత్తుల ధరలూ కొండెక్కాయి. చిన్నపాటి ఆరు కొవ్వొత్తుల ప్యాకెట్ రూ.20 కాగా, పెద్దవి ఒక్కొక్కటి రూ.20 నుంచి రూ.50 వరకూ మార్కెట్లో అందుబాటులోకి వచ్చాయి.

# సేవకు నిలువెత్తు రూపం "వేమిరెడ్డి"

◆ సంపాదించిన దాన్ని ప్రజలకు పంచడం విపిఆర్‌కే సాధ్యం ◆ దివ్యాంగులకు భరోసాగా నిలుస్తూ ట్రై సైకిళ్ల అందజేత

◆ మానవసేవే మాధవసేవ అనేమాటను నిజంచేస్తూ ముందుకు





**నెల్లూరు,ఏప్రిల్ 27,(నవభూమి):**దివ్యాంగుల ముఖాల్లో చిరునవ్వులు పూయిస్తూ.. కావలి పట్టణంలో పండగ వాతావరణంలో దివ్యాంగులకు ఎలక్ట్రిక్ ట్రై సైకిళ్లు పంపిణీ కార్యక్రమం ఘనంగా సాగింది.నెల్లూరు పార్లమెంటు సభ్యులు వేమిరెడ్డి ప్రభాకర్ రెడ్డి సహకారంతో విపిఆర్ ఫౌండేషన్ తరపున ఎమ్మెల్యే కావ్య కృష్ణారెడ్డితో కలిసి చేపట్టిన.. ఈ కార్యక్రమంలో నడవలేని దివ్యాంగులకు ట్రై సైకిళ్లు అందిస్తూ.. వారి వద్దకు వెళ్లి యోగక్షేమాలు అడుగుతూ ముందుకు సాగారు.ఈ సందర్భంగా దివ్యాంగులకు విపిఆర్ ఫౌండేషన్ తరపున ప్రత్యేక సర్టిఫికెట్లు అందించారు.ఒక్కొక్కరికి రూ.40 వేలు విలువచేసే ఎలక్ట్రికల్ ట్రై సైకిల్ ను ఉచితంగా అందజేయడం పట్ల దివ్యాంగులు నేతలకు ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేశారు.ఈ సందర్భంగా కావలి ఎమ్మెల్యే కావ్య కృష్ణారెడ్డి మాట్లాడుతూ జీవితంలో అందరూ డబ్బు సంపాదిస్తారని,కొద్ది మందికి మాత్రమే ప్రజలకు పంచే మంచి మనసు ఉంటుందన్నారు.నిజమైన నీతిమంతుడు, నిజమైన సేవా తత్పరుడు,తాను సంపాదించిన డబ్బులో కొంత భాగం దేవుడికి ఇవ్వడంతో పాటు ప్రజలకు సేవ చేస్తూ గొప్ప వారిగా నిలిచారన్నారు. ప్రతి ఒక్కరూ డబ్బు వెంట పడతారని డబ్బు బాగా సంపాదించి ధనవంతులు అవుతారన్నారు.కానీ మంచివాడు అనిపించుకోవడం ఎవరికీ ధైర్యం సరిపోదన్నారు.మానవసేవే మాధవసేవ అని తలిచి.. జిల్లా వ్యాప్తంగా వాటర్ ప్లాంట్లు ఏర్పాటు చేసిన వ్యక్తి ప్రభాకర్ రెడ్డి అని కొనియాడారు. నెల్లూరు పార్లమెంటు పరిధిలో అన్ని నియోజకవర్గాల్లో దివ్యాంగులను గుర్తించి దాదాపు 40వేల విలువ చేసే ఎలక్ట్రిక్ ట్రై సైకిల్స్ అందించడం ఆయన గొప్ప మనసుకు నిదర్శనమన్నారు.అందుకే ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు ఎంపీ వేమిరెడ్డి ప్రభాకర్ రెడ్డి సేవలను గుర్తించి ఆయన సేవలు పార్టీకి అవసరం అని భావించి,టిడిపిలోకి ఆహ్వానించారన్నారు. వేమిరెడ్డి నాయకత్వంలో నెల్లూరు జిల్లాలో నాయకులు,కార్యకర్తలు ముందుకు సాగుతున్నారని చెప్పారు.ఈ సందర్భంగా కావలి నియోజకవర్గ ప్రజల తరపున ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు.ఎమ్మెల్సీ బీదా రవిచంద్ర మాట్లాడుతూ పార్లమెంట్ నియోజకవర్గ పరిధిలో దివ్యాంగులను ట్రై సైకిళ్లు అందించే కార్యక్రమం నిర్వహించడం ఎంపి వేమిరెడ్డి ప్రభాకర్ రెడ్డికే చెందిందన్నారు.వేమిరెడ్డి ప్రభాకర్ రెడ్డి రాజకీయాల్లోకి రాకముందునుంచే ప్రజాసేవ చేస్తున్నారన్నారు.టిటిడి బోర్డు మెంబర్,కోవూరు శాసనసభ్యురాలు వేమిరెడ్డి ప్రశాంతి రెడ్డిని కలిసి బిట్రగుంట వెంకటేశ్వర స్వామి కోనేరు బాగు చేయాలని కోరామని,దానికి వేమిరెడ్డి దంపతలు అంగీకరించి 2 కోట్ల రూపాయలతో బాగు చేసేందుకు అంగీకారం తెలిపారన్నారు.ఈ సందర్భంగా వారికి ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు.ఎంపీ వేమిరెడ్డి ప్రభాకర్ రెడ్డి మాట్లాడుతూ దివ్యాంగుల బాధలను చూసిన తాను వారికి ఏం చేయగలుగుతామా అన్న ఆలోచనతో ఈ కార్యక్రమానికి శ్రీకారం చుట్టామన్నారు. దివ్యాంగులకు కదలిక ముఖ్యమని, వారి ఆత్మధైర్యం కోల్పోకుండా చేయడం కోసం ట్రై సైకిల్స్ అందిస్తున్నామన్నారు. ఉదయగిరితో ప్రారంభమైన ఈ కార్యక్రమం.. ప్రస్తుతం కావలిలో జరుగుతుందన్నారు. ఇప్పటివరకు దాదాపు 850 ట్రై సైకిల్స్ అందించగలిగామన్నారు. వీటిని అందించడమే కాకుండా మెయింటనెన్స్ కూడా ఫౌండేషన్ ఆధ్వర్యంలోనే చేపడుతామన్నారు. దివ్యాంగులు జాగ్రత్తగా వీటిని నడపాలని ఆయన సూచించారు. ఇలాంటి కార్యక్రమాలు చేయడంలోనే తనకు ఆనందం ఉందని, అందుకే పట్టుదలతో చేస్తున్నానన్నారు. మరిన్ని ప్రజాపయోగ కార్యక్రమాలు చేసేందుకు ప్రయత్నిస్తున్నామని వివరించారు. నియోజకవర్గంలో ఉన్న ఎమ్మెల్యేల సహకారంతోనే తాను ఇలాంటి కార్యక్రమాలు చేయగలుగుతున్నానని, వారందనికీ ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు.ఈకార్యక్రమంలో నుడా ఛైర్మన్ కోటంరెడ్డి శ్రీనివాసులురెడ్డి,కావలి జనసేన ఇన్చార్జి అలహరి సుధాకర్, బిజెపి జిల్లా అధ్యక్షులు వంశీధర్,తదితరులు పాల్గొన్నారు.

## డోలి మోతలు అరి కట్టడంలో కూటమి ప్రభుత్వం వైఫల్యం





**మాడుగుల ఏప్రిల్ 27 నవభూమి :** నాన్ షెడ్యూల్డ్ ఏరియాలో ఆదివాసి గిరిజన గ్రామాలకు డోలి మోతలు అరికట్టడంలో ప్రభుత్వం పూర్తిగా వైఫల్యం చేందిందని సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు డి వెంకన్న పేర్కొన్నారు ఆదివారం అయిన విలేకర్లు సమావేశంలో మాట్లాడుతూ పవన్ కల్యాణ్ అదికారంలోకి వస్తే గిరిజన గ్రామాలు అబివృద్ధి చేందుతాయని గిరిజనులు నమ్మి ఓట్లు వేసారని తెలిపారు.పవన్ కల్యాణ్ అడవి బాట పట్టారని తెలిపారు.ఏజెన్సీ పర్యటన సందర్భంగా వచ్చి వెళ్ళిన తరువాత గిరిజనులు పవన్ కల్యాణ్ పై ఎన్నో ఆశలు పెట్టుకున్నారని తెలిపారు.గిరిజన గ్రామాలకు వెంటనే రోడ్లు సౌకర్యం కల్పించి డోలిమోతలు అరికట్టలాని డిమాండ్ చేశారు.నాలుగు రోజులు క్రితం ఆవురువాడ పంచాయతీ లో పసువుల భందకు చెందిన సీదరి కోండలరావు 7 సంవత్సరాలు వయస్సు 6 కిలోమీటర్లు దూరం డోలికట్టి కోత్తకోట ఆసుపత్రిలో జాయిన్ చేసారని తెలిపారు.నిన్న రోలుగుంట మండలం ఆర్ల పంచాయితీలో నీలి భందలో గమ్మేల సింహాద్రి 9 సంవత్సరాలు డోలి కట్టి 5 కిలోమీటర్ల దూరం డోలిలు కట్టి రావికమతం ప్రభుత్వ ఆసుపత్రిలో చేర్పించారని తెలిపారు. నాన్ షెడ్యూల్డ్ ఏరియా మొత్తం గిరిజన ప్రాంతంలో ఇదే పరిస్థితి కోనసాగుతుందని తెలిపారు.శంకరం పంచాయతీలోని అసంపూర్తి గా నిలిచిపోయిన గ్రామాలైన తాడివలస గోప్పూరు రాయిపాలెం రాజం పేటవెలగల పాడు కోత్తవలస మామిడిపాలెం గిరిజన గ్రామాలకు రోడ్లు సౌకర్యం కల్పించి కోత్తవలస తాడివలస గెడ్డలపై రెండు బ్రిడ్జిలు నిర్మించాలని ఎన్నికల ముందు ఈ గ్రామాలకు రోడ్లు సౌకర్యం కల్పించాలని 9,20 కోట్ల ముప్పై లక్షల రూపాయలతో రోడ్లు బ్రిడ్జిలు నిర్మిస్తున్నట్లు నమ్మ బలికి ఎన్నికల అయ్యి తోమ్మిది నెలలు అవుతున్న కనీసం పట్టించుకోలెదన్నారు.వర్షం వస్తే గెడ్డలు దాటలేక గర్బిని స్త్రీలను బాలింతల ను డోలిలు కట్టి మోసుకు వస్తున్నారని తెలిపారు.పిల్లలు స్కూలుకు వెళ్ళాలన్నా ముసలివారు ఆసుపత్రికి వెళ్ళాలన్నా తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని తెలిపారు.గోటివాడ నుండి కోత్తవలస వెలగలపాడు గోప్పువూరు తాడి వలస మీదుగా రాయిపాలెం రాజంపేట మీదుగా క్రిష్ణంపాలెం తారురోడ్డు వరకు రోడ్డు సౌకర్యం కల్పిస్తె వందలాది మంది గిరిజనులకు రోడ్డు సౌకర్యం కల్పించవచ్చునని తెలిపారు.రాష్ట్ర ప్రభుత్వం ఎక్కడ ఓక్క గిరిజన గ్రామం ఉన్న రోడ్డు సౌకర్యం కల్పిస్తామని పవన్ కల్యాణ్ వాగ్దానం నెరవేర లెదన్నారు.మాడుగుల నియోజక వర్గం లో కూటమి ప్రభుత్వం ఎమ్మెల్యే ఎంపీ లు స్థానికులు కాకపోవడం ఇక్కడ గిరిజనులు సమస్యలు తెలియక పోవడం అవగాహన లేక పోవడం గిరిజనులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని తెలిపారు.గత సంవత్సరం కోత్తవలస గెడ్డ దాటలేక 108 వాహనం గెడ్డ దాట లేక అక్కడి అక్కడె గిరిజనుడు చని పోయాడని తెలిపారు.తాడి వలస గెడ్డ దాటలేక గర్బిని స్త్రీ గెడ్డ లోనె ప్రసవించిందని తెలిపారు.వర్షకాలం వస్తే గెడ్డలు దాటలెక రోడ్లు సౌకర్యాలు లేక 108 ,104 వాహనాల సౌకర్యాలు పూర్తిగా ఉండటం లేదన్నారు. తాడిపర్తి పంచాయతీ అజయ్ పురం కోత్తూరు చుట్టుగెడ్డ రాస గోప్పూరు సిరిపురం చిన పిట్ట గెడ్డ కోండవీది పెద గోర్రిగెడ్డ చిన గోర్రిగెడ్డ పసువుల భంద కోనాం పంచాయతీ రేళ్ళల పాలెం, చేరుగుబిల్లి మళ్ళీపాడు జూజుల పాలెం, బందవీది కోత్తవీది,జయపురం గిరిజన గ్రామాలకు డోలిమోతలు తప్పడం లేదన్నారు. చింతల పూడి పంచాయతీ లోని బోడిగరువు నేరేళ్ళపూడి మదన గరువు గిరిజన గ్రామాలకు ట్రైబల్ డవలప్మెంట్ అబివృద్ధి నిధులతో రెండు కోట్లు కేటాయించిన కోంతమేరకు పనులు జరిగాయి.ఇవి కూడ అసంపూర్తిగా నిలిచి పోయాయి.గర్సింగి పంచాయతీ లో కించుమండ కు నేటికీ ఎటువంటి రోడ్డు సౌకర్యం లేదు.తరాలు మారినా తాతలు మారిన గిరిజనులు తలరాతలు మాత్రం మారడం లేదన్నారు.అడవిలో జంతువులకు ఉన్న విలువైన గిరిజనులకు లేకపోవడం అన్యాయమన్నారు.గిరిజన గ్రామాలకు రోడ్ల సమస్యలు పై ద్రుష్టి సారించి డోలిమోతలు అరికట్టాలని వెంకన్న డిమాండ్ చేసారు.

## పోలీస్ శాఖకు ప్రజలు సహకరించాలి







**బాపట్ల - నవభూమి :** జిల్లా ఎస్పీ తుషార్ డూడి ఐపీఎస్ ఆదేశాల మేరకు శనివారం పోలీస్ అధికారులు జిల్లా వ్యాప్తంగా ఏక కాలంలో సాయంత్రం 4 గంటల నుండి 6 గంటల వరకు విస్తృతంగా తనిఖీలు నిర్వహించారు. వాహనాలు, లాడ్జిలు, హెూటల్లు, రిసార్ట్స్ లతో పాటు బస్టాండ్లు, రైల్వే స్టేషన్ లు ఇతర రద్దీ ప్రదేశాలలో తనిఖీలు నిర్వహించారు. దేశంలో ప్రస్తుతం నెలకొన్న పరిస్థితులను దృష్టిలో ఉంచుకొని అసాంఘిక శక్తులు సంఘవిద్రోహ చర్యలకు పాల్పడే అవకాశం ఉన్నందున వారిని గుర్తించేందుకు ఈ తనిఖీలను నిర్వహించడం జరిగింది. రైల్వే స్టేషన్, బస్టాండ్లలో ప్రయాణికుల లగేజీ లను చెక్ చేసినారు. లాడ్జిలు, హెూటల్లు, రిసార్ట్స్ లలో అనుమానితుల గదులను పోలీసులు తనిఖీ చేసినారు. పార్సిల్ కార్యాలయాలలో వివరాలను సేకరించారు. ఏమైనా అనుమానిత పార్సిల్ లు ఉంటే వాటిని ఎవరు పంపుతున్నారు? ఎక్కడికి పంపుతున్నారు? అను వివరాలను సేకరించారు.ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ మాట్లాడుతూ ప్రస్తుత దేశంలో నెలకొన్న పరిస్థితులను దృష్టిలో ఉంచుకొని జిల్లా పరిధిలో ఎటువంటి అవాంఛనీయ ఘటనలు చోటు చేసుకోకుండా ముందస్తు చర్యలలో భాగంగా శనివారం సాయంత్రం 4 గంటల నుండి 6 గంటల వరకు జిల్లాలోని పోలీస్ అధికారులు సిబ్బంది వారి పరిదిలో విస్తృత తనిఖీలు నిర్వహించడం జరిగిందన్నారు. 22 రైల్వే స్టేషన్/బస్టాండ్/రద్దీ ప్రదేశాలలో యాంటీ చెక్స్ నిర్వహించి 44 మంది అనుమానితులను విచారించడం జరిగిందన్నారు. జిల్లాలోని 70 లాడ్జ్/హెూటల్/రిసార్ట్స్ లను తనిఖీ చేయడం జరిగిందని తెలిపారు. 46 ప్రదేశాలలో 504 వాహన తనిఖీ చేసి 30 సరైన పత్రాలు లేని అనుమానిత వాహనాలను సీజ్ చేయడం జరిగిందన్నారు. లాడ్జిలు, హెూటల్లు, రిసార్ట్స్ ల నిర్వాహకులు అప్రమత్తంగా ఉండాలన్నారు. బస చేయడానికి వచ్చే వారి గుర్తింపు పత్రం తీసుకోవాలన్నారు. వారు ఏ పని మీద వచ్చారు? ఎన్ని రోజులు ఉంటారు? అను వివరాలను నమోదు చేసుకోవాలన్నారు. ప్రవేశ ద్వారం, రిసెప్షన్, కారిడార్, లాంజ్ లలో సీసీ కెమెరాలు ఏర్పాటు చేసి వాటిని పరిశీలిస్తూ ఉండాలన్నారు. ఎవరి ప్రవర్తననైనా అనుమానాస్పదంగా ఉన్నట్లయితే వెంటనే సంబంధిత స్టేషన్ ఎస్.హెచ్.ఓ కు (లేదా) టోల్ ఫ్రీ నెంబర్ 112 కి కాల్ చేసి సమాచారం అందించాలన్నారు. పోలీస్ అధికారులు తనిఖీలు నిర్వహించే సమయంలో పోలీసులకు సహకరించాలని ఎస్పి తెలిపారు.

## ప్రతి కార్యకర్తకూ న్యాయం చేస్తా



**మక్కువ,(నవభూమి):** పార్టీయే ప్రాణంగా పని చేసిన ప్రతి కార్యకర్తకు తప్పనిసరిగా న్యాయం చేస్తానని మంత్రి గుమ్మిడి సంధ్యారాణి స్పష్టం చేశారు. మక్కువ మండల కేంద్రంలో ఓ కల్యాణ మండపంలో శనివారం ఆమె టీడీపీ కార్యకర్తలు, నాయకులతో సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈసందర్భంగా ఆమె మాట్లాడుతూ తన సొంత మండలమైన మక్కువ నుంచి ఎన్నో ఒడిదుడుకులు ఎదుర్కొన్నానని అన్నారు. కొంతమంది వెన్నంటే ఉండి వెన్నుపోటు రాజకీయం చేశారని అన్నారు. ఎవరు ఎన్ని కుట్రాలు కుతంత్రాలు పన్నినా మక్కువ మండల ప్రజలు తనకు మద్దతు తెలిపి ఓటు వేసినందుకు కృతజ్ఞతలు చెబుతున్నానని అన్నారు. మజ్జిగౌరమ్మ అలయం నుంచి వంతెన వరకు సుమారు రూ.3 కోట్లతో రోడ్డుతో పాటు ఇరువైపుల కాలువలు నిర్మాణం చేపడతామని చెప్పారు. మరో రెండు రోజుల్లో ప్రధాన రహదారిలో వీధి దీపాలు ఏర్పాటు చేస్తామని తెలిపారు. టీడీపీ మండల అధ్యక్షుడు గుళ్ల వేణుగోపాల్‌నాయుడు మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక మండలంలో ఎంతో అభివృద్ధి జరిగిందన్నారు. అనంతరం 21 పంచాయతీల నాయకులు, కార్యకర్తలతో ఆమె నేరుగా మాట్లాడి సమస్యలు అడిగి తెలుసుకున్నారు. కార్యక్రమంలో ఏఎంసీ వైస్ ఛైర్మన్ మెంధి సింహాచలం, మల్లేశ్వరరావు, గౌరీశంకరరావు తదితరులు పాల్గొన్నారు.

## అభివృద్ధికి వ్యవ'సాయం'




**శృంగవరపుకోట, (నవభూమి):** జిల్లాలో దాదాపు మూడు లక్షల ఎకరాల సాగు భూమి అందుబాటులో ఉంది. లక్షా ఇరవై మూడు ఎకరాల్లో మాత్రమే పంటలు పండిస్తున్నారు. మిగిలిన భూమిని కూడా వినియోగంలోకి తీసుకొస్తే వ్యవసాయ రంగం అభివృద్ధి చెందుతుంది. దీనికి అనుబంధంగా పరిశ్రమలు వస్తాయి. తద్వారా స్వర్ణాంధ్ర లక్ష్యం చేరేందుకు అవకాశం ఉంటుంది. ఇదే లక్ష్యంతో మండలం, నియోజకవర్గం, జిల్లా అభివృద్ధి సాధించేందుకు నెలాఖరుకు ప్రణాళికలు తయారు చేసేలా క్షేత్ర స్థాయి నుంచి జిల్లా స్థాయి వరకు సిబ్బందికి కలెక్టర్ అంబేడ్కర్ దిశానిర్దేశం చేశారు. గ్రామ స్థాయిలో పని చేస్తున్న ఉద్యోగులతో మాత్రమే వృద్ధి సాధ్యమవుతుందని ఆయన భావించారు. వారిలో కదలిక తీసుకొచ్చేందుకు గురువారం నుంచి శనివారం వరకు నియోజకవర్గాల వారీగా సమీక్షలు నిర్వహించారు.2047-విజన్ లక్ష్యంగా..కేంద్ర ప్రభుత్వం వికసిత్ భారత్-2047, రాష్ట్ర ప్రభుత్వం స్వర్ణాంధ్రప్రదేశ్-2047 విజన్ ప్లాన్ అమలు చేయడమే లక్ష్యంగా పెట్టుకున్న సంగతి తెలిసిందే. అట్టడగు వర్గాల తలసరి ఆదాయాన్ని పెంచడం ద్వారా ఈ లక్ష్య సాధన దిశగా ప్రభుత్వం అడుగులు వేస్తోంది. గ్రామీణ ప్రాంతాలను అభివృద్ధి చేయడం ద్వారా మండలం, జిల్లా, రాష్ట్రంలో 15శాతం కంటే ఎక్కువ వార్షిక వృద్ధిని సాధించాలన్న విజన్‌ను రూపొందిస్తున్నారు. దీని అమలుకు ప్రత్యేక అధికారులతో పాటు నియోజకవర్గ స్థాయిలో శాసన సభ్యులను చైర్మన్లుగా నియమించారు. నియోజకవర్గ అభివృద్ధి ప్రణాళిక పర్యవేక్షణ బాధ్యతను ఎమ్మెల్యేలకు అప్పగిస్తున్నారు. ప్రతి మూడు నెలలకోసారి నియోజకవర్గం అధికార యంత్రాంగంతో వారు సమీక్షలు నిర్వహించాలి. సాధించిన వృద్ధి, తీసుకున్న నిర్ణయాలను నివేదిక రూపంలో ప్రభుత్వానికి అందించాలి.

## కౌన్సిల్ సమావేశం రసాభాస



**కర్నూలు (నవభూమి):** సుంకేసుల రోడ్డులోని నూతన కౌన్సిల్ హాలులో మేయర్ బీవై రామయ్య అధ్యక్షతన జరిగిన సర్వసభ్య సమావేశం రసాభాసగా సాగింది. కర్నూలు ఎంపీ బస్తిపాటి నాగరాజు, ఎమ్మెల్యేలు గౌరు చరిత, బొగ్గుల దస్తగిరి హాజరయ్యారు. సమావేశం ప్రారంభం కాగానే గత సమావేశంలో సభ్యులు అడిగిన ప్రశ్నలకు మినిట్ రూపంలో సమాధానం ఇవ్వాలి.. ఎందుకు ఇవ్వడం లేదని కార్పొరేటర్లు నిలదీయడంతో వాగ్వాదం మొదలైంది. నగరపాలక సంస్థ సమావేశంలో లేవనెత్తిన ప్రశ్నలకు ఎందుకు సమాధానం ఇవ్వడం లేదు..? కార్పొరేటర్ల మాటలకు విలువ లేదా..? అంటూ వైసీపీ కార్పొ రేటర్లు నిలదీశారు. మేయర్ రామయ్య మీ పార్టీ వాడే.. ఆయనే సమా ధానం ఇవ్వాలి.. మీరే గట్టిగా నిలదీయండి..? అని టీడీపీ కార్పొరేటర్లు కె.పరమేశ, క్రాంతికుమార్ అన్నారు. దీంతో టీడీపీ, వైసీపీ కార్పొరేటర్ల మధ్య వాదన సాగింది. ఈ క్రమంలో వైసీపీ కార్పొరేటర్ యూనుష్ కుర్చీలు, నీటి బాటిళ్లు పైకెత్తి నేలకేసి కొట్టారు. వైసీపీ కార్పొరేటర్లు వాకౌట్ చేశారు. పరిస్థితి చేయిదాటిపోతుందని గ్రహించిన మేయర్ రామయ్య సమావేశం పది నిమిషాలు వాయిదా వేశారు. కశ్మీర్‌లో ఉగ్రవాదుల దాడిలో మరణించిన పర్యాటకులు, ఇటీవల ఆనారోగ్యంతో మృతి చెందిన 38వ కార్పొరేటర్ గిప్పన ఆత్మకు శాంతి చేకూరాలని, ఎంపీ, ఎమ్మెల్యేలు, కార్పొరేటర్లు, అధికారులు రెండు నిమిషాలు మౌనం పాటించి నివాళు లర్పించారు. నగరపాలక సంస్థ సర్వసభ్య సమావేశానికి ఎంపీ బస్తిపాటి నాగరాజు తొలిసారి హాజరు కాగా పాణ్యం, కోడుమూరు ఎమ్మెల్యేలు, మేయర్, కమిషనర్, కార్పొరేటర్లు ఘనంగా సన్మానించారు. అడిషనల్ కమిషనర్ ఆర్‌జీవి.కృష్ణ, ఎస్ఈ రాజశేఖర్, సీపీ ప్రదీప్ కుమార్, ఈఈలు శేషసాయి, సత్యనారాయణ, అకౌంట్స్ ఆఫీసర్ చుండీ ప్రసాద్, టీపీఆర్ఓ వెంకటలక్ష్మి, ఆర్ఓ జునైద్ పాల్గొన్నారు.